# PRABHHANS INDUSTRIES LIMITED

**CIN L70200TG1993PLC016389**

Regd. Office: Plot No.270E/A, MCH No.985, Road No.10, Jubilee Hills,
Hyderabad, Telangana-500033
Corp Office: House No. 248, Karta Ram Gali Ghass Mandi, Chaura Bazar Ludhiana 141008
Phone No. +91-40-23544558, Fax: +91-40-23544558
Email: seagoldacqa@gmail.com, Website: www.prabhhansindltd.in

**Date: 14.02.2024**

**To,**
**The Manager,**
**BSE Limited,**
**Phiroze Jeejeebhoy Towers,**
**Dalal Street Mumbai- 400001.**

**Company Symbol: PRABHHANS**
**Script Code: 530361**

**Subject: Newspaper advertisement titled statement of standalone Un-audited Financial Results for the Quarter and 9 Months ended on 31st December, 2023**

**Dear Sir/ Madam,**

Pursuant to Regulation 30 and 47(3) read with Schedule III of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find herewith attached copies of Newspaper advertisement for the statement of Standalone Un-audited Financial Results for the Quarter and 9 Months ended on 31st December, 2023, published on **14th February, 2024** in following newspapers:

1. "Financial Express" (English Language)
2. **"Megha Jyothi"** in Telugu (Regional) language newspaper;

Further, in terms of Regulation 46 of the SEBI (Listing Obligations and Disclosure requirements) Regulations, 2015 the aforesaid financial results are also uploaded on the Company's website at www.prabhhansindltd.in

This is for your information and records.

Thanking you,

Yours faithfully,

**For and on behalf of**
**Prabhhans Industries Limited**

Amit Kumar Sodhani
Digitally signed by Amit Kumar Sodhani
Date: 2024.02.14 12:34:29 +05'30'

**Amit Kumar Sodhani**
**Company Secretary & Compliance Officer**
**Membership No.: A43711**

RNI.NO.APTEL/2012/47548

## నుమాయిష్ మరో మూడు రోజులు పొడిగింపు

హైదరాబాద్: 83వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)ను మరో మూడు రోజులపాటు పొడిగించారు. ఈ మేరకు ఐటీ శాఖ మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నుమాయిష్ ముగింపు ఉత్సవాలు జరిగాయి.


# మెగాజ్యోతి
తెలుగు దినపత్రిక
రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న రాజకీయ సామాజిక తెలుగు దినపత్రిక


## ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో ప్రపంచ విజేతగా తెలుగు తేజం

అమరావతి: ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో ప్రపంచ విజేతగా విజయవాడకు చెందిన తెలుగు తేజం మద్దినేని ఉమా మహేష్ నిలిచారు. స్పెయిన్‌లో ప్రపంచ స్థాయి ఎయిర్ రైఫిల్ పోటీలు జరిగాయి. వివిధ దేశాల నుంచి పలువులు క్రీడాకారులు పోటీ పడ్డారు. పది మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో మద్దినేని ఉమా మహేష్ విశ్వ విజేతగా నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.

హైదరాబాద్ సంపుటి: 12 సంచిక:140 MEGA JYOTHI Telugu Daily బుధవారం, ఫిబ్రవరి 14 2024 పేజీలు:8 వెల : రూ.1-00

# మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లను పరిశీలించిన రేవంత్ రెడ్డి, మంత్రులు



హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పరిశీలించారు. తొలుత బ్యారేజీ పైనుంచి కుంగిన పిల్లర్లను వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యారేజీ దిగువ భాగంలో కుంగిన పిల్లర్ల వద్ద ఏం జరిగిందో అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ఆ తర్వాత 21వ పిల్లర్ వద్ద కుంగిన ప్రాంతం, పగుళ్లు ఏర్పడిన ప్రాంతాన్ని సీఎం బృదం పరిశీలించింది. ఏడో బ్లాక్ లోని పలు పిల్లర్లను వీరు పరిశీలించారు. పగుళ్లు ఏర్పడిన ప్రాంతాలను రేవంత్ ప్రత్యేకంగా పరిశీలించారు.

వీరంతా మూడు ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డకు వెళ్లిన సంగతి తెలిసిందే. అంతకు ముందు రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ... రూ. 95 వేల కోట్లను ఖర్చు చేస్తే... 97 వేల ఎకరాలకు కూడా నీరు అందడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధన దాహానికి కాళేశ్వరం ప్రాజెక్టు బలయిందని ఆయన అన్నారు.

## జేఈఈ మెయిన్-1 ఫలితాలు విడుదల.. నలుగురు తెలంగాణ విద్యార్థులకు 100 పర్సంటైల్

న్యూఢిల్లీ: జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) మంగళవారం ఉదయం విడుదల చేసింది. ఎన్‌టీఏ అధికార వెబ్‌సైట్ https://jeemain.nta.ac.in%/ లో విద్యార్థులు తమ స్కోర్ కార్డును చూసుకోవచ్చు. అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ద్వారా ఫలితాలు పొందవచ్చు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో పర్సంటైళ్లతోపాటు మొత్తం జేఈఈ మెయిన్ పర్సంటైల్ కూడా తెలుసుకోవచ్చు. ఇందులో తెలంగాణకు చెందిన విధిత్, సాయితేజ, అనూప్, దినేశ్ రెడ్డిలు 300లకు 300 మార్కులు సాధించి 100 పర్సంటైల్ పొందారు.



ఇప్పటికే ఈ పరీక్షకు సంబంధించిన తుది కీని ఎన్టీఏ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక సెషన్-2ను ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య నిర్వహించనున్నది. దీనికి సంబంధించిన అప్లికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. వచ్చే నెల 2వ తేదీ అర్ధరాత్రి వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ చివరి విడత పూర్తయ్యాక.. రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి (రెండు సెషన్లు పరీక్ష రాసిన వాళ్లకు) తీసుకొని ర్యాంకును కేటాయిస్తారు.

## గుడ్ న్యూస్.. దేశ వ్యాప్తంగా ఉచిత విద్యుత్..

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. తాజాగా మరో కీలక పథకాన్ని ప్రకటించింది. దేశ ప్రజలందికీ ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు ప్రకటించింది ప్రభుత్వం.

ఎన్నికలు సమీపిస్తున్న కేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.




ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. తాజాగా మరో కీలక పథకాన్ని ప్రకటించింది. దేశ ప్రజలందికీ ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు ప్రకటించింది ప్రభుత్వం. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం నాడు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన' పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పథకానికి రూ. 75,000 కోట్లు ఖర్చు అవుతుందని, ప్రతి నెలా 300 యూనిట్లకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా దేశ వ్యాప్తంగా 1 కోటి ఇళ్లలో విద్యుత్ వెలుగులు నింపుతామని పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్..

'మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన'ను ప్రారంభిస్తున్నాము. ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 75,000 కోట్లతో, ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా 1 కోటి గృహాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.' అని ట్వీట్ చేశారు ప్రధాని మోదీ.

## కదం తొక్కిన కర్షకులు.. డిమాండ్ల సాధన కోసం హస్తినలో నిరసన




ఢిల్లీ: తమ డిమాండ్లు నెరవేర్చాలని రైతులు కదం తొక్కారు. దేశ రాజధాని ఢిల్లీలో భారీ నిరసన చేపట్టేందుకు బయల్దేరారు. రైతుల నిరసన నేపథ్యంలో ఢిల్లీ (%ణవశ్రీష్ట్రఱ%) సరిహద్దుల వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదనపు పోలీసు బలగాలను మొహరించారు. రైతుల నిరసన నేపథ్యంలో ఢిల్లీలో 144 సెక్షన్ విధించారు. ఢిల్లీ సరిహద్దుల్లో 2 వేల మంది భద్రతా సిబ్బందిని మొహరించారు. పోలీసులతోపాటు సీఏపీఎఫ్, క్రైమ్ బ్రాంచ్, బెలాటియన్ సిబ్బంది భద్రతా చర్యల్లో పాల్గొంటున్నారు.

జైలుగా స్టేడియం..?

పంజాబ్, హర్యానా మధ్య గల శంబు వద్ద నుంచి రైతులు ఢిల్లీకి బయల్దేరారు. రైతులు ట్రాక్టర్లలో వస్తున్నందున.. ట్రాక్టర్ ట్రాలీలను ఢిల్లీలోకి అనుమతించడం లేదని పోలీసులు ఇప్పటికే స్పష్టం చేశారు. నిరసన ప్రదర్శన కోసం వచ్చే రైతులు తమ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారని రైతు సంఘం నేత లఖ్వీందర్ సింగ్ పేర్కొన్నారు. రైతుల నిరసన నేపథ్యంలో భారీగా ఢిల్లీలోకి రైతులు వచ్చే అవకాశం ఉంది. సిటీలో గల భవనా స్టేడియాన్ని తాత్కాలిక జైలుగా ఉపయోగిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. రైతులను ఆ స్టేడియానికి తరలిస్తామని అంటోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనను ఢిల్లీ ప్రభుత్వం తోసిపుచ్చింది. మరోవైపు రైతుల నిరసన ప్రదర్శన నేపథ్యంలో ఢిల్లీ నోయిడా సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది.

కమిటీ వేస్తామని ప్రకటన..?

పంటలకు కనీస మద్దతు ధర, రుణ మాఫీ తదితర డిమాండ్లతో రైతులు ఆందోళన చేపట్టారు. డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం లేదు. రైతు సంఘం నేతలతో కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు చర్చలు జరిపింది. ఈ నెల 8వ తేదీన తొలి విడత చర్చలు జరిగాయి. సోమవారం (నిన్న) రెండో విడత 5 గంటలకు పైగా చర్చలు జరిగాయి. డిమాండ్లు తీర్చడంపై కేంద్ర మంత్రుల బృందం రైతు సంఘం నేతలకు స్పష్టత ఇవ్వలేదు. కొన్నింటిని మాత్రమే అమలు చేస్తామని స్పష్టంచేసింది. మరికొన్ని డిమాండ్లపై కమిటీ వేస్తామని కేంద్ర మంత్రులు ప్రతిపాదించారు. అందుకు రైతు సంఘం నేతలు అంగీకరించలేదు. దీంతో మంగళవారం ఢిల్లీలో నిరసన ప్రదర్శన కార్యక్రమం కొనసాగుతోంది.

## బీజేపీలో చేరిన మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ మంగళవారం బీజేపీలో చేరారు. ముంబైలోని బీజేపీ కార్యాలయంలో నేడు ఆ పార్టీలో చేరుతున్నానని అంతకుముందు ఆయన వెల్లడించారు. ఈరోజు తన నూతన రాజకీయ అధ్యాయం ప్రారంభం కానుందని అన్నారు.

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు మీతో ఫోన్‌లో ఏమైనా సంప్రదింపులు జరిపారా అని ప్రశ్నించగా సమాధానాన్ని అశోక్ చవాన్ దాటవేశారు. తనతో కలిసి బీజేపీలో చేరాల్సిందిగా తాను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తాను కోరలేదని అన్నారు.

బీజేపీలో అశోక్ చవాన్ చేరికను మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్వాగతించారు.

## గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

హైదరాబాద్, ఫిబ్రవరి 13: గ్రేటర్‌లో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు కలిశారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ అధిష్టానంపై మోతె శోభన్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శోభన్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న శోభన్‌రెడ్డి హస్తం గూటికి చేరాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈరోజు ముఖ్యమంత్రితో డిప్యూటీ మేయర్ దంపతులు భేటీ అయ్యారు.

## ఎంఎంటీఎస్ రెండోదశకు పచ్చజెండా.. ప్రధాని చేత ప్రారంభోత్సవానికి సన్నాహాలు

హైదరాబాద్:: గ్రేటర్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎంఎంటీఎస్ రెండో దశ సర్వీసులు త్వరలోనే ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందులో భాగమైన ఘట్‌కేసర్-సనత్ నగర్ మార్గంలో ఎంఎంటీఎస్ సేవలను ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి మూడో వారంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా రెండో దశలో ఒక మార్గాన్ని ప్రారంభించే అవకాశం ఉన్నందున కోచ్‌లను సిద్ధం చేయాలని రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ తాజాగా వివిధ విభాగాల ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ప్రస్తుతం ఎంఎంటీఎస్ బోగీలు కొత్తవి అందుబాటులో లేనందున, ఇప్పటికే నడుస్తున్న రైళ్ల(12కోచ్‌ల) నుంచి మూడేసి బోగీలు తీసి, వాటికి రంగులు వేసి సిద్ధం చేయాలని కోరారు. ప్రధానితో ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రస్తుతానికి రెండు రైళ్లను సిద్ధం చేయాల్సి ఉన్నందున, వీలైనంత త్వరగా పాత బోగీలను లాలాగూడ వర్క్‌షాపకు తరలించాలని కోరారు.



సంపాదకీయం

మెగాజ్యోతి

బుధవారం, ఫిబ్రవరి 14 2024

## కులం కదిలింది.. వర్ణం నిలిచింది.. మన చరిత్ర అదేనా?

పేరులో కులాన్ని సూచించటం మనకు కొత్తకాదు. రెడ్డి, నాయుడు, శాస్త్రి, శర్మ, త్రివేది, ద్వివేది, నాడార్, రాజ్‌పుత్, మోదీ, జోషి.. ఇలా ఎన్నో కుల సూచికలు మన పేర్ల వెనుక కనపడతాయి. ఇలాంటి సూచికలను పెట్టుకోవటం నామోషీగా భావించే వారి సంఖ్య చాలా తక్కువ. పిలుపులో సౌలభ్యం కోసం వ్యక్తుల పేర్లు పొట్టివి అవుతున్నాయి. అంతమేరకు కుల సూచికలు తొలగిపోతున్నాయి. ఆధునిక భావాల ప్రభావంతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు కుల ప్రస్తావనలు లేని పేర్లను పెడుతున్నారు. సౌలభ్యం సంగతి ఎలా ఉన్నా కుల సూచికలతో ఇబ్బంది పడని వారి సంఖ్యే మనకు ఎక్కువ. ఎందుకంటే ఆ సూచికలు ఒక స్థాయిని, హోదాని వెల్లడిస్తాయి. అగ్రకులాల విషయంలో ఇది స్పష్టంగా కనపడుతుంది. దళితులకు ఈ వెసులుబాటు చాలా చోట్ల లేదు. ముఖ్యంగా తెలుగునాట ఇది కొట్టొచ్చినట్లు కనపడుతుంది. మాల, మాదిగ, ఎరుక, దొమ్మరి.. అనే పేర్లు వింటేనే తిరస్కారాన్ని, ఏహ్యతను, చిన్నచూపుని ప్రదర్శించే సంస్కృతి నిన్నమొన్నటి వరకూ అందరిలో పాతుకుపోయింది. దీన్ని నిరసిస్తూ ఒక ధిక్కార స్వరంతో తమ పేర్ల వెనుక మాల, మాదిగ అని పెట్టుకోవటం మామూలు విషయం కాదు. కులాల పేర్లను నిర్భీతిగా అసలు పేర్ల వెనుక తగిలించుకుని సముచిత గౌరవం, హక్కుల కోసం ప్రయత్నించటం 1990ల తర్వాత బాగా పెరిగింది. సామాజిక మార్పును విభిన్న రీతిలో కోరుకోవటంగా దీన్ని పరిగణించొచ్చు. అంబేద్కర్ రాజకీయాల ప్రభావంతో మొదలైన ఈ ధోరణి సామాజిక న్యాయ అందోళనల్లో కొత్త ఒరవడిని సృష్టించింది.

మన చరిత్రలో దీనికి పూర్తిగా భిన్నమైన పరిణామం ఇంకోటి ఉంది. అది సుదీర్ఘకాలం జరిగింది. ఇంకా జరుగుతూనే ఉంది. సంప్రదాయ కులాల పేర్లలోనే తమను చిన్నచూపు చూసే పరిస్థితి ఉందని భావించిన వారు ఆ పేర్ల మార్పు కోసం చాలా ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వాలకు వినతిపత్రాలు, మహజర్లు సమర్పించారు. బ్రిటిషు పాలనలో అది విస్తృతంగా జరిగింది. ఆనాటి జనాభా లెక్కల సమయంలో అదొక ఉద్యమంలా సాగింది. గ్రామాల్లో వాడుకలో ఉన్న కులాల పేర్ల స్థానంలో సంస్కృత పదాలతో కూడిన కొత్త పేర్లు వచ్చాయి. గొల్ల, మంగలి, చాకలి లాంటి పేర్ల స్థానాన్ని యాదవ, నాయిబ్రాహ్మణ, రజక లాంటి పేర్లు ఆక్రమించాయి. ఇలా పేర్ల మార్పుతో మొదలై అగ్రకులాల అలవాట్లు, పద్ధతుల వైపు పరుగులెత్తటం, అందుకోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన సంఘటనలు మన చరిత్రలో చాలా కనిపిస్తాయి. అదొక సుదీర్ఘ ప్రయాణం. దేశంలో ఏదో ఒకచోట నిరంతరం సాగుతూనే ఉండేది. దీన్ని ఎలా చూడాలి? దాని ప్రాధాన్యతను ఎలా అర్థంచేసుకోవాలి? దాన్ని వివరించటానికి ఉపకరించే భావనను ఏమని పిలుచుకోవచ్చు? ఈ ప్రశ్నలను ఎంతో కొంత సమగ్రంగా అర్థంచేసుకోటానికి తోడ్పడిన పరిశోధనను చేసిన వారిలో సోషల్ ఆంథ్రపాలజిస్ట్ ఎం.ఎన్.శ్రీనివాస్‌ను ప్రముఖుడిగా భావించొచ్చు. సామాజికంగా కింది స్థాయిలో ఉన్న కులాలు పైకి ఎదగటానికి చేసే ప్రయత్నాలకు ఆయన సాంస్క్రిటైజేషన్ (సంస్కృతీకరణ) అని పేరుపెట్టారు. దీన్ని అర్థం చేసుకోటానికి చాతుర్వర్ణ సిద్ధాంతం చాలా అడ్డంకిగా ఉందని ఎన్నో ఉదాహరణలతో వివరించారు. అసలు ధర్మశాస్త్రాల్లో వర్ణించిన విధంగా మన సమాజం ఎప్పుడూ లేదు. ఆ గ్రంథాలన్నీ అప్పటికే ఉన్నత స్థానంలో ఉన్నవారు సమాజం ఇలా ఉండాలి... అలా ఉండాలి... అని నిర్దేశిస్తూ రాసినవిగానే చరిత్రకారులు భావిస్తారు. మన ప్రాచీన గ్రంథాల్లో వాస్తవాల వర్ణన శాతం చాలా తక్కువ. వాటిని ఆధారం చేసుకుని వివిధ ప్రాంతాలను పాలించిన రాజవంశాల పేర్లనే ఇప్పటికీ కచ్చితంగా నిర్ధారించలేం. సామాజిక జీవన చిత్రాన్ని వాటి నుంచి రాబట్టం చాలా కష్టం.

వర్ణాలను స్థూల శ్రమ విభజనకు నిదర్శనంగా మాత్రమే పరిగణించాలని చెప్పే వారూ ఉన్నారు. అలాగే వ్యక్తి గుణకర్మలను బట్టే వర్ణాల కేటాయింపు జరిగిందని వాదించే వారి సంఖ్యా తక్కువ కాదు. గుణకర్మలను బట్టి ఒక వర్ణం వారు ఇంకో వర్ణంలోకి మారే వెసులుబాటు ఉందని బోధించే వారూ మనకు కనపడతారు. సంప్రదాయవాదులు చేసే ఈ సమర్థనల జోలికి పోకుండా మన సమాజాన్ని అర్థం చేసుకోటానికి చాతుర్వర్ణ సిద్ధాంతం ఎలా అడ్డంకిగా మారిందో ఎం.ఎన్.శ్రీనివాస్ వివరించారు. మనది సుదీర్ఘ చరిత్ర ఉన్న కుల సమాజం. కులాలు ఎప్పటి నుంచో ఉన్నాయి. కాలక్రమంలో కొత్త కులాలూ వచ్చాయి. కులాల స్థాయి, హోదాల గురించి పెనుగులాటలూ జరిగాయి. చాతుర్వర్ణ సిద్ధాంతం ప్రకారం చూస్తే ఇవేమీ కనపడవు. వర్ణ సిద్ధాంతం ప్రకారం నాలుగే కులాలు/వర్ణాలు ఉంటాయి. వీటి హోదాలు శాశ్వతం. దళితులకు ఈ సిద్ధాంత చట్రంలో స్థానం లేదు. సమాజంలోని వందలాది కులాలను పరిగణనలోకి తీసుకుంటే ఇది చాలా అసంబద్ధంగా తోస్తుంది. వర్ణ సిద్ధాంతంలో మార్పునకు అవకాశం లేదు. కులాల పరిస్థితి దీనికి భిన్నం. కుల సమాజంలో ఎన్నో మార్పులు జరిగాయి. హోదాల పెంపుదల కోసం ప్రయత్నాలు నిరంతరం సాగుతూనే ఉండేవి. ఆ ప్రయత్నంలో కులాల మధ్య వివాదాలు ముదిరితే విషయం రాజు దగ్గరికి వెళ్లేది. ఏ కులం పెద్దది, ఏ కులం చిన్నది.. అన్న దాంట్లో తుది తీర్పు రాజుదే. హిందూ రాజులే కాకుండా ముస్లిం రాజులు కూడా ఈ తీర్పులు ఇచ్చేవారు. కుల వ్యవస్థకు రెండు ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి.

1) బహుళ సంస్కృతులను అంగీకరించటం. అంటే ప్రతి కులానికి కొన్ని ప్రత్యేక పద్ధతులు, సంప్రదాయాలు ఉంటాయని ఆమోదించటం అన్న మాట. 2) పై స్థాయిలో ఉన్న కులాలను కింది స్థాయి వారు అనుకరించటం రెండో లక్షణం. ఈ అనుకరణ అనేది అన్నిచోట్లా సాఫీగా జరిగిందని భావించలేం. కొన్నిచోట్ల అది హింసకు, ప్రతిఘటనకు దారితీసింది. మరికొన్ని చోట్ల అంచెలంచెలుగా మాత్రమే ఆమోదం లభించింది. తమిళనాడు రామనాద్ జిల్లాలోని కల్లాల కులస్థులు.. ఆది ద్రవిడుల విషయంలో విధించిన నిషేధాలను చూస్తే ప్రతిఘటన ఎంత తీవ్రంగా ఉండేదో తెలుస్తుంది. 1) ఆది ద్రవిడులు బంగారం, వెండి ఆభరణాలను ధరించకూడదు. 2) మగవాళ్లు నడుముకు పైభాగాన వస్త్రాలు వేసుకోకూడదు. 3) బనియన్లు, చొక్కాలు కూడా ధరించకూడదు. 4) జుట్టు కత్తిరించుకోకూడదు. 5) మట్టి పాత్రలు మినహా వేటినీ వాడకూడదు. 6) మహిళలు జాకెట్లు ధరించకూడదు. 7) పూలు పెట్టుకోకూడదు. కుంకుమపువ్వును వాడకూడదు. 8) పురుషులు గొడుగులను వాడకూడదు. చెప్పులను వేసుకోకూడదు. దేవతారాధన, స్త్రీపురుష సంబంధాల్లో బ్రాహ్మణ పద్ధతులను అనుసరించటం చాలా చోట్ల జరిగినా అదే ఏకైక సంస్కృతీకరణ మార్గమని చెప్పలేం. కొన్ని కులాలకు ఒకప్పుడు అమ్మ దేవతలు తప్ప పురుష దేవతలే లేరు. శివాలయాలు, రామాలయాల సంగతే తెలియదు. బ్రాహ్మణులు కొలిచే దేవుళ్లకు స్థానంలేదు. ఆ వర్గ పూజారులకూ చోటు లేదు. సంస్కృతీకరణలో భాగంగా ఈ దేవుళ్లూ, పూజారులు వచ్చారు. సంస్కృతీకరణలో చాలా చోట్ల ప్రధానపాత్ర ఆధిపత్య కులానిది. ప్రతి ప్రాంతంలోనూ ఒకటో రెండో ఆధిపత్య కులాలు (కమ్మ, రెడ్డి, వెలమ, కాపు, ఒక్కలిగ, మరాఠీ లాంటివి) ఉంటాయి. సాధారణంగా వీటి ఉనికి ఆయా ప్రాంతాలకే పరిమితమై ఉంటుంది. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆధిపత్య కులాలు ఉంటాయి.

## వంటల్లో వాడే ఇంగువ వల్ల ఇన్ని లాభాలున్నాయని తెలిస్తే..

ఇంగువ చాలా వరకు వంటల్లో వాడతారు. ముఖ్యంగా సాంప్రదాయ వంటకాలు ఇంగువ లేకుండా తయారుచేయరు. ఇంగువతో పోపు పెట్టిన వంట సువాసన ఇనుమడిస్తుంది. అసలు ఇంగువను వంటల్లో వాడితే వాసన తప్ప ఆరోగ్య పరంగా ఏం లాభాలుంటాయనే సందేహం చాలామందికి వచ్చే ఉంటుంది. ఇంగువ వల్ల ఆహారానికి రుచి, సువాసనే కాదు.. బోలెడు ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. వంటల్లో వాడే ఇంగువ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఓ లుక్కేస్తే..




జీర్ణ సమస్యలు..

ఇంగువ జీర్ణ సంబంధ సమస్యలకు చెక్ పెట్టడంలో సహాయపడుతుంది. పేగు కండరాలను సడలించడం, ఉబ్బరం, గ్యాస్ సమస్యలను తగ్గించడంలోనూ, ప్రేగు ప్రకోప సిండ్రోమ్ సమస్యను, అపానవాయువు సమస్యను తగ్గించడంలోనూ సహాయపడుతుంది. ఇది జీర్ణ ఎంజైమ్ లను ప్రేరేపిస్తుంది. తిన్న ఆహారం నుండి శరీరం పోషకాలను శోషించుకోవడంలో సహాయపడుతుంది.

యాంటీ ఇన్ఫ్లమేటరీ..

ఇంగువలో క్రోమైన్ సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఇది కర్భన సమ్మేళనం. ఇది నొప్పులు, వాపులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల శరీర కణాలకు కలిగే నష్టం నుండి కాపాడతాయి. వాపులు, నొప్పులు, మంటను తగ్గిస్తాయి.

శ్వాసకోశ సమస్యలు..

సాంప్రదాయ వైద్యంలో ఆస్తమా, బ్రోన్కైటిస్, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడానికి ఇంగువను ఉపయోగిస్తారు. దీని ఎక్స్‌పెక్టరెంట్ లక్షణాలు కఫం, శ్లేష్మాన్ని రిలీజ్ చేస్తాయి. కఫాన్ని శ్వాసకోశం నుండి సులభంగా బయటకు వెళ్లేలా చేస్తాయి. ఆహారంలో ఇంగువను తీసుకోవడం లేదా గోరువెచ్చని నీటితో ఇంగువ తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

మైక్రోబయల్ రియాక్షన్..

ఇంగువలో మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, వైరస్లతో సహా ఇతర వ్యాధికారకాలతో పోరాడుతుంది. ఇంగువ సహజ యాంటీ బయాటిక్ గా పనిచేస్తుంది. ఇంగువను రోజూ తీసుకుంటూ ఉంటే ఇమ్యునిటీ సిస్టమ్ ను బలోపేతం చేస్తుంది. ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

నెలసరి సమస్యలు..

నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే అసౌకర్యాలను పరిష్కరించడంలో కూడా ఇంగువ పనిచేస్తుంది. నెలసరిలో వచ్చే తిమ్మిరి తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఇంగువలో ఉండే యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు గర్భాశయ కండరాలను సడలించడంలో సహాయపడతాయి. ఋతుస్రావం సమయంలో నొప్పి, అసౌకర్యాన్ని తగ్గిస్తాయి.

## కూతురితో నారాయణ మూర్తి - ఫన్ మిస్ అయిన రిషి సునాక్!

ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు 'నారాయణ మూర్తి' ఇటీవల తన కుమార్తె 'అక్షతా మూర్తి'తో కలిసి బెంగళూరులోని ఒక ఐస్‌క్రీమ్ పార్లర్‌లో సాధారణ వ్యక్తుల మాదిరిగానే ఐస్‌క్రీమ్ తింటూ కనిపించారు.

ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఓ వైపు బ్రిటన్ ప్రథమ మహిళ, మరో వైపు టెక్ దిగ్గజం ఇద్దరూ చాలా సింపుల్‌గా కనిపించిన ఫోటో చూసిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఈ ఫోటోను ఒక ఎక్స్ (ట్విటర్) యూజర్ షేర్ చేస్తూ.. బెంగళూరులోని జయనగర్ 5వ బ్లాక్‌లోని 'కార్నర్ హౌస్'లో బ్రిటన్ ప్రథమ మహిళ అక్షతా మూర్తి తన తండ్రి నారాయణమూర్తితో కలిసి ప్రశాంతంగా ఐస్‌క్రీమ్ తింటున్నారు. ధనవంతులైనప్పటికీ సాధారణ వ్యక్తులు మాదిరిగా జీవితం గడుపుతున్నారు. ఇదే నారాయణమూర్తి గొప్పతనం అంటూ ట్వీట్ చేశారు.



ఈ ఫొటోలో నారాయణ మూర్తి, అక్షతా మూర్తి ఇద్దరూ క్యాజువల్ దుస్తులు ధరించి ఉండటం చూడవచ్చు. ఇందులో రిషి సునాక్ పేరు కూడా ట్యాగ్ చేసి మీరు ఈ ఫన్ మిస్ అయ్యారు అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్న ఈ ఫోటో చూసి పలువురు నెటిజన్లు వీరి సింప్లిసిటీకి ఫిదా అయిపోతున్నారు.

## అమెరికాలో ఫ్లూతో 15 వేలమంది మృతి!





అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో గల సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం, ఈ సీజన్‌లో ఇప్పటివరకు అమెరికాలో సుమారు రెండు లక్షల 50 వేల మంది ఫ్లూ కారణంగా ఆసుపత్రి పాలయ్యారు 15 వేల మరణాలు సంభవించాయి.

ఫిబ్రవరిలో ఇన్‌ఫ్లుయెంజా బారినపడిన చిన్నారుల మరణాలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో మొత్తం 74 మంది చిన్నారులు ఇన్‌ఫ్లుయెంజాతో ఆసుపత్రిలో చేరారు. గడిచిన వారంలో 11 వేలకు పైగా భాధితులు ఆసుపత్రిలో చేరినట్లు పలు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇన్‌ఫ్లుఎంజా వైరస్ వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ఆరు నెలలలోపు చిన్నారులకు వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ వేయించాలని అధికారులు తెలిపారు.

## మెడికో రచనా మృతి కేసులో బిగ్ ట్విస్ట్

సంగారెడ్డి, సాక్షి: మెడికో రచనా రెడ్డి మృతి కేసులో కీలక విషయం వెల్లడైంది. నిశ్చితార్థం జరిగిన యువకుడితో మనస్పర్థల కారణంగానే ఆమె బలవనర్మణానికి పాల్పడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.





దీనికి తోడు ఆమె సోదరుడు చెప్పిన విషయాలు కూడా సరిపోలుతున్నాయి.

అమీన్ పూర్ సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. రచనారెడ్డి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని భావిస్తున్నాం. ఆమె కారులో కొన్ని ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నాం. ఆమెకు ఎంగేజ్‌మెంట్ జరిగింది. ఈ మార్చిలో వివాహానికి పెద్దలు నిర్ణయించారు. అయితే.. ఎంగేజ్‌మెంట్ జరిగిన యువకుడితో ఆమెకు మనస్పర్థలు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఆత్మహత్యకు గల కారణం ఎఫ్ఎస్ఎల్(%ఫీూా%)లోనే తేలుతుందని అని చెప్పారు.

మరోవైపు ఆమె సోదరుడు మీడియాతో మాట్లాడుతూ.. "మా చెల్లి గత కొంతకాలంగా డిప్రెషన్‌లో ఉంది. చాలాసార్లు నచ్చజెప్పాం. మా పేరెంట్స్ కూడా కౌన్సిలింగ్ ఇచ్చారు అని తెలిపారు.

ప్రస్తుతం.. పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రిలోనే రచనారెడ్డి మృతదేహం ఉండిది. అలాగే.. ఆమె మృతిపై ఇప్పటిదాకా తల్లిదండ్రులు ఫిర్యాదు చేయలేదని సమాచారం. దీంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

జరిగింది ఇది..

ఖమ్మం మమతా కాలేజీలో పీజీ చదువుతున్న రచనా రెడ్డి (25).. ప్రస్తుతం బాచుపల్లిలోని మమతా కాలేజీలో ఇంటన్ షిప్ చేస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు హైదరాబాద్ బీహెచ్ఈఎల్‌లోని హెచ్ఐజీలో ఉంటున్నారు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ ఓఆర్ఆర్ రింగ్ రోడ్డుపై కారులో అపస్మారక సిత్థిలో ఉండటాన్ని సోమవారం స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.... హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని ఆమెను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మెడికో రచనా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. పాయిజన్ ఇంజక్షన్ తీసుకొని ఆమె సూసైడ్‌కు పాల్పడిందని భావిస్తున్నారు.

## 'యూఎన్' ఏజెన్సీపై ఇజ్రాయెల్ ఆగ్రహం.. సంచలన ఆదేశాలు

జెరూసలెం: గాజాలో శరణార్థుల కోసం పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి(యూఎన్) ఏజెన్సీ 'యూఎన్ఆర్‌డబ్ల్యూఏ'పై ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది. తమ భూభాగంలోని ఏజెన్సీ కార్యాలయాలను వెంటనే మూసేయాలని ఇజ్రాయెల్ గృహనిర్మాణ శాఖ మంత్రి తాజాగా ఆదేశాలు జారీ చేశారు.



ప్రభుత్వానికి ఆ సంస్థతో ఉన్న అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయనున్నట్లు, భవిష్యత్తులో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి వీల్లేదని ఆదేశాల్లో తెలిపారు.

దీంతో ఇజ్రాయెల్‌లో యూఎన్ఆర్‌డబ్ల్యూఏ ఇప్పటికే వాడుతున్న, లీజుకు తీసుకుని కార్యకలాపాలు మొదలు పెట్టని ప్రదేశాలను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. హమాస్‌కు యూఎన్ఆర్‌డబ్ల్యూఏకు మధ్య ఎప్పటినుంచో సంబంధాలున్నాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్(ఐడీఎఫ్) ఆరోపిస్తుండటమే ఈ చర్యలకు కారణమైనట్లు తెలుస్తోంది.

యూఎన్ఆర్‌డబ్ల్యూఏకు చెందిన కొందరు ఉద్యోగులు గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిలో పాల్గొన్నట్లు ఆధారాలు ఇజ్రాయెల్ సైన్యానికి లభించాయి. ఓ మహిళ కిడ్నాప్‌లోనూ వీరి హస్తం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఏజెన్సీ వారిని విధుల నుంచి తొలగించింది.


# ప్రీ లాంచ్ పేరిట భారీ మోసం.. రూ. వందలకోట్లు కొల్లగొట్టిన భువనతేజ ఇన్‌ఫ్రా

హైదరాబాద్ సిటీ: ఇటీవల సాహితీ ఇన్‌ఫ్రా ప్రై. లిమిటెడ్ పేరుతో వెలుగులోకి వచ్చిన రూ. 1500కోట్ల భారీ ప్రీలాంచ్ మోసాన్ని ప్రజలు మరచిపోక ముందే.. మరో భారీ ప్రీ లాంచ్ మోసం వెలుగులోకి వచ్చింది. భువనతేజ ఇన్‌ఫ్రా ప్రై. లిమిటెడ్ పేరుతో ప్రీ లాంచ్ ప్రాజెక్టను ప్రారంభించిన నిర్వాహకులు రూ.వందలకోట్ల భారీ మోసానికి తెరతీసినట్లు సీసీఎస్ పోలీసులు(%జజూ రాశీశ్రీఅఎవ%) గుర్తించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ చక్కా వెంకట సుబ్రహ్మణ్యంను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్ సిటీ క్రైమ్స్ అండ్ సిట్ జాయింట్ పోలీస్ కమిషనర్ ఏవీ. రంగనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. భువనతేజ ఇన్‌ఫ్రా నిర్వాహకులు శామీర్‌పేటలో హ్యాపీ హొమ్స్ పేరుతో తక్కువ ధరకే ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రీ లాంచ్ ఆఫర్‌ను ప్రవేశపెట్టారు. దాంతో




10మంది వినియోగదారులు రూ. 2.29కోట్లు చెల్లించి ఫ్లాట్లు కొనుగోలు చేసి, సేల్ డీడ్ చేసుకున్నారు. సంవత్సరాలు గడిచినా ఫ్లాట్లు నిర్మించకపోవడం, చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు సీసీఎస్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దాంతో జాయింట్ సీపీ రంగనాథ్, డీసీపీ శ్వేత పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బృందం రంగంలోకి దిగింది. ప్రాజెక్టు డైరెక్టర్ చక్కా వెంకట సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశారు. అతన్ని విచారించిన క్రమంలో 400 మందికి పైగా కస్టమర్స్‌ను మోసం చేసి వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టినట్లు పోలీసులు గుర్తించారు. నిందితున్ని మరోసారి పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తే భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

# ఎన్నికల కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ కొత్త నాటకాలకు తెర..




హైదరాబాద్, ఫిబ్రవరి 13: అధికారంలో ఉండి ఏం చేస్తామో కాంగ్రెస్ పార్టీ చెప్పలేకపోతుందని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... ఎన్నికల కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ కొత్త నాటకాలకు తెర లేపాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోయిన విషయం తెలుసుకొని గత ఏడాది అక్టోబర్ 22న తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పరిశీలించారన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి ఫిర్యాదు చేశామని.. వాళ్ళు అడిగిన ప్రశ్నలకు అప్పటి ప్రభుత్వం కనీసం సమాధానాలు చెప్పలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ చూసి రావడం వల్ల ఒరిగేది ఏమీ లేదన్నారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలని ఎమ్మెల్యే శంకర్ డిమాండ్ చేశారు.

మెడిగడ్డకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పిక్నిక్‌గా వెళ్తున్నారని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ (%వీూూ గ్రూఖశ్రీజఖఅ ఝతీఅంష్ట్ర%) విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ఫెయిల్డ్ ప్రాజెక్ట్ అని అందరికీ తెలుసని.. ఇప్పుడు వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు. మార్పు అనేది గ్రౌండ్‌లో ఏమి లేదన్నారు. అప్పుడు బీఆర్ఎస్ అధికార దుర్వినియోగం చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని మండిపడ్డారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రివిలేజ్ లేదని.. ప్రోటోకాల్ లేదన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు అధికార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ టూర్‌ను బహిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తును ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని పాల్వాయి హరీష్ డిమాండ్ చేశారు.

# సాగర్ డ్యామ్‌ను పరిశీలించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సభ్యులు

హైదరాబాద్ : కేంద్ర జల సంఘం కమిషనర్ రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్‌ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సభ్యులు, ఏపీ, తెలంగాణ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 13,14,15 తేదీల్లో డ్యామ్ పరిశీలనలో భాగంగా సందర్శించారు.



జనవరి 9న కేంద్ర జలశక్తి కార్యదర్శి నేతృత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలులో భాగంగా జలాశయాన్ని 13 మంది సభ్యుల బృందం పరిశీలించింది. అంతకు ముందు నాగార్జునసాగర్ డ్యాంకు చేరుకున్న బృందానికి నీటిపారుదల శాఖ అధికారులు స్వాగతం పలికారు.

# చలో నల్లగొండ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

హైదరాబాద్ : కృష్ణా జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బీఆర్ఎస్(%దీ=ూ%) పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో నేడు నిర్వహించే చలో నల్లగొండ(%జష్ట్రఖశ్రీశీ ఛీఝశ్రీశ్రీఞష్ట్రశీఅఝ%) బహిరంగ సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్తున్నారు. నల్లగొండ పట్టణ శివారులో నార్కట్‌పల్లి–అద్దంకి హైవేకు అనుకుని మర్రిగూడ బైపాస్‌లో విశాలమైన స్థలంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.



నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు భారీగా తరలివస్తున్నారు. నల్లగొండతోపాటు ఇతర జిల్లాల నుంచి కూడా ప్రజలు తరలిరానుండటంతో సభా ప్రాంగణానికి నలువైపులా జనం చేరుకునేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాహనాల పార్కింగ్ కోసం అన్ని వైపులా ప్రత్యేక స్థలాలను సిద్ధం చేశారు. మరోవైపు సభకు పోలీసు శాఖ 500 మంది సిబ్బందితో బందోబస్తు చేపట్టింది.

# భారత క్రికెట్‌లో తీవ్ర విషాదం.. మాజీ కెప్టెన్ కన్నుమూత

భారత క్రికెట్ జట్టుకు ఆరంభదశలో ప్రాతినిథ్యం వహించిన మాజీ సారథి దత్తాజీరావు గైక్వాడ్ (95) మంగళవారం ఉదయం కన్నుమూశారు. బరోడాకు చెందిన గైక్వాడ్.. తన సొంత ఇంటిలోనే తుదిశ్వాస విడిచారు. 1952 నుంచి 1961 దాకా భారత జట్టు తరఫున 11 టెస్టులు ఆడిన దత్తాజీరావు.. దేశానికి సారథ్యం వహించినవారిలో అత్యధిక కాలం జీవించిఉన్న సారథిగా ఘనత సొంతం చేసుకున్నారు. భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లినప్పుడు గైక్వాడ్.. అక్కడ టీమిండియాకు సారథిగా వ్యవహరించాడు. దత్తాజీరావు మరణం పట్ల బీసీసీఐతో పాటు మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ట్విటర్ (ఎక్స్) ద్వారా సంతాపాన్ని ప్రకటించారు.




భారత జట్టు తరఫున 11 టెస్టులు ఆడిన గైక్వాడ్.. 350 పరుగులు చేశారు. ఇందులో ఒక అర్థ సెంచరీ కూడా ఉంది. జాతీయ జట్టులో తన ముద్ర వేయకపోయినా దేశవాళీలో మాత్రం గైక్వాడ్ పరుగుల వరద పారించారు. బరోడా తరఫున ఆడిన ఆయన.. 110 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 5,788 పరుగులు చేశారు. ఇందులో 17 శతకాలు, 23 అర్థ శతకాలున్నాయి. అత్యధిక స్కోరు 249గా ఉండటం గమనార్హం. అంతేగాక బౌలింగ్‌లోనూ 25 వికెట్లు పడగొట్టారు.

దత్తాజీరావు మరణంపై ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ%ొ% బరోడా క్రికెట్‌తో పాటు జాతీయ జట్టులో కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించేందుకు ఆయన అవిరాళ కృషి చేశారని పేర్కొన్నాడు. ఆయన మృతి భారత క్రికెట్‌కు తీరని లోటు అని తెలిపాడు. దేశవాళీలో బరోడాకు ఆడిన దత్తాజీరావు.. 1957–58 సీజన్‌లో ఆయన సారథ్యంలోనే ఆ జట్టును రంజీ ట్రోఫీ విజేతగా నిలిచారు.

# కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజే కాదు..: హరీశ్ రావు

హైదరాబాద్: శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు (%ఝతీఅంష్ట్ర ఝశీ%) ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారపక్షం మాట్లాడిన తర్వాత ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పారు. మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లబ్ధిపొందిన ప్రజలను అడగాలని ప్రభుత్వానికి సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్దిపొందేందుకు కాళేశ్వరాన్ని వాడుకుంటున్నారని చెప్పారు.



అయినా కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదని.. అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం కలగలిసిన సమూహమే కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. ఒక్క బ్యారేజీలో ఒకటి రెండు కుంగిపోతే కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మేడిగడ్డ సందర్శనలో భాగంగా మీరు వెళ్లే దారిలో రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలన్నారు. కాళేశ్వరం ఫలితాలను గురించి రైతులను అడగాలని సూచించారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయకసాగర్‌ను చూసి అద్భుతమని మెచ్చుకున్నారని గుర్తుచేశారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్: తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లుగా అడ్డుకున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి (%ఖఙఎఅఝఎ రాతీఅష్ట్రఝతీఅ%) అన్నారు. అయితే నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మాత్రం కేవలం రెండు నెలల్లోని కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పార్టీ గళమెత్తిందని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి 'చలో నల్లగొండ' బహిరంగ సభకు బయలుదేరే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ జలాల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు నల్లగొం జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం తోకముడిచిందని చెప్పారు. అసెంబ్లీలో అబద్ధాలను ప్రచారం చేసిందని విమర్శించారు. కృష్ణా నదికింద ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించడం మంచిది కాదని, దానివల్ల తెలంగాణ ఎడారిగా మారుతుందన్నారు. కరెంటుకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు.




కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి రేవంత్ రెడ్డి సర్కార్‌కు కనిపించడం లేదన్నారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియ చెప్పాల్సిన అవసరం తమపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తెలంగాణ ప్రజలకు నది జలాల పైన, వాటిని కేంద్రానికి అప్పజెప్పితే వచ్చే నష్టాలపై సభలో వివరిస్తారని వెల్లడించారు. తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభమైన జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో దీనిని మరింత ఉధృతం చేస్తామన్నారు.

తెలంగాణ భవన్ నుంచి "ఛలో నల్గొండ" బహిరంగ సభకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు

ఈరోజు పార్టీ ప్రజా ప్రతినిధులను సీనియర్ నాయకులను అంత నల్గొండ బహిరంగ సభకు బయలుదేరి వెళుతున్నాము

# సబ్‌వే స్టేషన్‌లో టీనేజ్ గ్యాంగ్ వార్.. కాల్పుల్లో ఒకరు మృతి, అయిదుగురికి గాయాలు

న్యూయార్క్: అమెరికాలో కాల్పుల ఘటన జరిగింది. బ్రాంక్స్‌లో ఉన్న మౌంట్ ఎడన్ అవెన్యూ సబ్‌వే స్టేషన్‌లో జరిగిన కాల్పుల్లో ఒకరు మృతిచెందారు. మరో అయిదు మంది గాయపడ్డారు. రెండు టీనేజ్ గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ కాల్పులకు దారి తీసినట్లు తెలుస్తోంది. సబ్‌వే రైలు డోర్లు తెరుచుకున్న సమయంలో కాల్పులు జరిపారు. సాయంత్రం స్కూల్ పిల్లలు, వర్కర్లు ఎక్కువగా రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ఆ సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాధితుల్లో గొడవపడిన వ్యక్తులు కొందరు కాగా, కొందరు స్టేషన్‌లో నిలుచున్న ప్రయాణికులు ఉన్నారు.



# హైదరాబాద్ పాతబస్తీలో ఐటీ సోదాలు..

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కింగ్స్ ప్యాలెస్ యజమాని షానవాజ్ ఇంట్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కాగా మంగళవారం ఉదయం నుంచి ఈ ఐటీ సోదాలు జరుగుతున్నాయి.

గతంలో ఐటీ సోదాలు జరిగిన సమయంలో షానవాజ్ దుబాయ్ వెళ్లిపోయాడు. అయితే, షానవాజ్‌ను దుబాయ్ నుంచి తీసుకొచ్చిన అధికారులు ప్రస్తుతం సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయపు పన్ను కట్టకుండా తప్పించుకున్నారన్న



సమాచారంతోనే ఈ సోదాలను ఐటీ ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిర్వహిస్తున్నారు.

# కాళేశ్వరం నివేదిక ఎప్పుడో ఇచ్చాక మళ్లీ రేవంత్ రెడ్డి సహా అందరూ వెళ్లాల్సిన అవసరం ఏమిటి?: బండి సంజయ్

హైదరాబాద్:ఇంజినీర్లు ఎప్పుడో కాళేశ్వరం వెళ్లి నివేదికను అందించారని... అలాంటప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి మళ్లీ మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించాల్సిన అవసరం ఏమి వచ్చింది? అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డ సందర్శనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్ మాట్లాడుతూ... మళ్లీ కాళేశ్వరం వెళ్లవలసిన అవసరం ఏమొచ్చిందన్నారు.



మంత్రులు, ఇంజనీర్లు ఎప్పుడో కాళేశ్వరం వెళ్లి నివేదిక ఇచ్చారు కదా అని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణను ఎందుకు కోరడం లేదో చెప్పాలన్నారు. కృష్ణా నీటి పేరుతో బీఆర్ఎస్, కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ డ్రామాలు ఆడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముక్కు నేలకు రాసి బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను గాలికి వదిలేసిందని... అందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ విలువైన సమయాన్ని వృథా చేస్తారా? అని నిలదీశారు. తెలంగాణ ప్రజల కోసం బీజేపీ కొట్లాడుతోందని... కేంద్రం నిధులు ఇస్తోందని... అలాంటప్పుడు కాంగ్రెస్‌కు ఓట్లు వేయడం న్యాయమా? అన్నారు.

# డ్రగ్స్ కేసులో కీలక నిందితుడు స్టాన్లీని విచారిస్తున్న పోలీసులు

హైదరాబాద్ : డ్రగ్స్ కేసులో కీలక నిందితుడు ఉడోకో స్టాన్లీని పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. స్టాన్లీ కేసు దర్యాప్తులో మరో కీలక నిందితుడు ఓక్రా వ్యవహారం బయటపడింది. డ్రగ్స్ కేసులో అరెస్టైన ఓక్రా.. గత మూడేండ్ల నుంచి గోవా జైల్లో ఉంటున్నాడు. అయితే హైదరాబాద్‌లో స్టాన్లీ కోసం ఎవరెవరు పని చేశారన్న వారి వివరాల కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని హైదరాబాద్ పోలీసులు ప్రకటించిన సంగతి తెలిసిందే. స్టాన్లీ కాంటాక్ట్ లిస్ట్‌లో పలువురి ప్రముఖుల పేర్లు ఉన్నాయి.

డ్రగ్స్ పెడ్లర్ స్టాన్లీ అంతర్జాతీయంగా మత్తు సామ్రాజ్యాన్నే స్థాపించాడు. మంగళవారం టీఎస్ న్యాబ్, హెచ్‌న్యూ, పంజాగుట్ట పోలీసులు స్టాన్లీని అరెస్టు చేసి.. రూ.8 కోట్ల విలువజేసే మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.



అతడి వ్యక్తిగత జీవితంతో పాటు నేర సామ్రాజ్య విస్తరణపై పోలీసుల దర్యాప్తులో అనేక విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నైజీరియాకు చెందిన 43 ఏండ్ల ఇవులా ఉకోడా స్టాన్లీ 2009లో భారత్‌లో అడుగు పెట్టాడు. ముంబైలో జూవెల్ అనే వ్యక్తి సాయంతో రెడీమేడ్ బట్టల వ్యాపారాన్ని ప్రారంభించి, అక్కడి నుంచి గోవాలోని కండోలిమ్‌కు చేరుకున్నాడు. తోటి నైజీరియన్లను పరిచయం చేసుకొని డ్రగ్స్ దందాను నేర్చుకున్నాడు. తొలుత గోవాకు వచ్చే పర్యాటకులు, సందర్శకులకు డ్రగ్స్‌ను విక్రయించడం ప్రారంభించాడు. గత 15 ఏండ్ల కాలంలో మత్తు పదార్థాల విక్రయం, సరఫరా చేస్తూ దేశ, విదేశాలకు తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించాడు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో యువకుడిపై మద్యం సీసాతో దాడి

హైదరాబాద్ : దిల్‌సుఖ్‌నగర్‌లో యువకుడిపై హత్యాయత్నంస్థానికంగా కలకలం రేపింది. తోటి స్నేహితుడిని మద్యం సీసాలతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి కోణార్క్ థియేటర్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నివాస్, జమీల్ ఇద్దరు స్నేహితులు. ఇద్దరు కలిసి మద్యం తాగారు.

ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్వల్ప వివాదం జరిగినట్లు తెలిసింది. కోపంతో జమీల్ సీసాను పగులకొట్టి శరీరంలోని వివిధ భాగాల్లో దాడి చేశాడు. తప్పించుకుని వచ్చిన శ్రీనివాస్ చర్మాస్ వద్ద పడిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పాతబస్తీ మెట్రో పట్టాలెక్కేదెప్పుడో..

హైదరాబాద్ : ఒక అడుగు ముందుకు -- రెండు అడుగులు వెనక్కి అన్నట్లు తయారైంది పాత బస్తీ మెట్రో పరిస్థితి. మెట్రో రెండో దశ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందిస్తున్నది. 7 మార్గాల్లో 70 కి.మీల మేర నిర్మించే రూట్లలో పాతబస్తీకి చెందిన 5.5 కి.మీ మార్గం సైతం ఉంది. అయితే మెట్రో మొదటి దశలో ప్రతిపాదించిన మొత్తం 72 కి.మీ మార్గానికి సంబంధించిన డీపీఆర్‌ను 2010-2011లోనే అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో రూపొందించింది.



నిర్మాణ అనుమతులు సైతం ఉన్నాయి. మళ్లీ కొత్తగా పాతబస్తీకి సంబంధించిన ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు ఉన్న 5.5 కి.మీ మార్గానికి డీపీఆర్ అవసరం లేకపోయినా, దాన్ని సైతం రెండో దశలో చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఒకసారి డీపీఆర్ పూర్తయి, నిర్మాణ అనుమతులు సైతం వచ్చిన మెట్రో మార్గానికి మళ్లీ డీపీఆర్ అవసరం లేదు. ఎల్ అండ్ టీతో ఉన్న ఒప్పందంలో భాగంగా దాన్ని వెంటనే నిర్మాణం చేపట్టేందుకు అవకాశం ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.

పాతబస్తీ 5.5 కి.మీ మెట్రో మార్గం ఇలా

మొదటి దశ మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా కారిడార్-2 (జేబీఎస్-ఫలక్‌నుమా) మార్గంలో 5.5 కి.మీ మార్గాన్ని స్పష్టంగా ఖరారు చేశారు. ఈ రూట్‌లో 5 స్టేషన్లను సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్‌గంజ్, ఫలక్‌నుమా ప్రాంతాల్లో నిర్మించాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.

# ఫలించిన ఎమ్మెల్సీ కవిత చొరవ.. అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గిన కౌన్సిలర్లు

హైదరాబాద్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన జగిత్యాల కౌన్సిలర్లు, మంగళవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. వైస్ చైర్మన్‌పై కౌన్సిలర్లు అవి శ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ నేతృత్వంలో కౌన్సిలర్లు ఎమ్మెల్సీ కవితతో కీలక మంతనాలు జరిపారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పార్టీ అందరికీ అవకాశాలు ఇచ్చిందని, భవిష్యత్తులో నూ నవ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు.

అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై గట్టిగా పోరాటం చేయాల్సిన ఈ తరుణంలో అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాబట్టి అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని సూచించారు. దాంతో ఎమ్మెల్సీ కవిత సూచన మేరకు అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గాలని కౌన్సిలర్లు అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. బుధవారం అవిశ్వాస తీర్మానంపై జరగబోయే ఓటింగ్‌లో పాల్గొనబోమని కౌన్సిలర్లు ప్రకటించారు.

# ఆపన్న హస్త మిత్రబృందం ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

సిద్దిపేట / రాయపోల్,. ఫిబ్రవరి 13. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని సమీకృత కూరగాయల మార్కెటులో మంగళవారం ఆపన్న హస్త మిత్రబృందం ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ ఏసిపి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అలాగే ఏసిపి రమేష్ నేను సైతం అంటూ రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పన్న హస్త మిత్రబృందం సేవలు అభినందనీయమని వినూత్న సేవా కార్యక్రమాలలో మంచి గుర్తింపు తెచ్చుకుని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆపన్న అస్తమిత్ర బృందం సేవలు మరింత విస్తృతం చేయాలని ఈ రోజు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో నాకు కూడా రక్తదానం చేయడానికి అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపన్న ఆస్త మిత్ర బృందం, నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిటీ ఠాణాల్లో జర్నలిస్టులకు నో ఎంట్రీ.. పోలీసుల హుకుం!

హైదరాబాద్ : పోలీస్‌స్టేషన్‌లోకి విలేకర్లకు నో ఎంట్రీ.. ఇది ప్రజాపాలన అంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొన్ని పీఎస్‌లలో అమలవుతున్న నిబంధన. ఒకవైపు డయల్ 100కు ఫోన్ చేసినా.. పట్టించుకోని పోలీసులు.. మరోవైపు ఠాణాల్లోకి పాత్రికేయులు రావొద్దంటూ హుకుం జారీ చేస్తున్నారు.

వెస్ట్‌జోన్ పరిధిలో ఈ నిబంధన అమలవుతున్నది. డీసీపీయే స్వయంగా జర్నలిస్టులను రావద్దని చెప్పారని, ఆ ఆదేశాలను అమలు చేస్తున్నామంటూ.. కొందరు పేర్కొంటున్నారు. మధురానగర్ పీఎస్‌లోకి రిపోర్టర్లను అనుమతించమని, తమకు ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలని, మా ఇన్‌స్పెక్టర్ అమలు చేయమన్నారంటూ.. ఓ కానిస్టేబుల్ చెప్పి తిరిగి పంపిస్తున్నారు.


## ప్రభన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
(గతంలో సీ గోల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌గా ప్రసిద్ధి చెందింది)
CIN: L70200TG1993PLC016389
నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం.270E/A, MCH నెం.985 రోడ్ నెం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ 500033, భారతదేశం
కార్పొరేట్ కార్యాలయం: ఇంటి నం. 248, కర్తా రామ్ గాలి ఘూస్ మండి, చౌరా బజార్, లుధియానా, పంజాబ్-141008, భారతదేశం, ఫోన్ నెం.+91-40-23544558, ఫ్యాక్స్:+91-40-23544558
ఇమెయిల్: seagoldacqa@gmail.com, వెబ్‌సైట్: www.prabhhansindltd.in

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసిక మరియు 9 నెలల కాలానికి స్టాండ్‌అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల సంగ్రహం

(లక్షల్లో మొత్తం)

| క్ర. సం | వివరములు | ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 31.12.2023 (ఆడిట్ చేయనిది) | గత సంవత్సరం ముగిసిన సంబంధిత 9 నెలల కాలం 31.12.2023 (ఆడిట్ చేయనిది) | ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్ చేసినది) |
|---|---|---|---|---|
| 1. | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 1239.23 | 2995.75 | 4,844.23 |
| 2. | కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు) | 51.42 | 121.71 | 185.41 |
| 3. | కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | 51.42 | 121.71 | 185.41 |
| 4. | కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | 38.40 | 121.71 | 144.86 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం ఆదాయం (పన్ను తర్వాత) కలిగి ఉన్నది) | 38.40 | 121.71 | 144.86 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/- ఒక్కొక్కటి) | 624.82 | 624.82 | 624.82 |
| 7. | రిజర్వ్‌లు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) ముందు సంవత్సరం యొక్క బ్యాలన్స్‌షీట్‌లో చూపిన విధంగా | - | - | (21.37) |
| 8. | వాటా ఆర్జనలు (రూ.10/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) | | | |
| | 1. బేసిక్ | 0.61 | 1.95 | 2.32 |
| | 2. డైల్యూటెడ్ | 0.61 | 1.95 | 2.32 |

సూచనలు:
1. పైన తెల్పిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆతరువాత 12 ఫిబ్రవరి, 2024న జరిగిన వారి సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినది.
2. 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు 9 నెలల కాలం కొరకు పైన తెల్పిన ఫలితాలు ఆతరువాత జారీ చేయబడిన సంబంధిత నియమావళితో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అక్కౌంటింగ్ స్టాండర్డ్ 34 "ఇంటరిమ్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్" (ఇండ్ ఎస్ 34) లో రూపొందించిన గుర్తింపు మరియు మెజర్‌మెంట్ ప్రిన్సిపల్స్ మరియు భారతదేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర అక్కౌంటింగ్ ప్రిన్సిపల్స్‌నకు అనుగుణంగా తయారు చేయబడినవి.
3. కంపెనీ ఇండ్ ఎఎస్-108 నిమిత్తం సింగిల్ రిపోర్టబుల్ సెగ్మెంట్‌ను కలిగి ఉన్నది.

ప్రభన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
కొరకు మరియు తరపున
(ఇంతకుముందు సీ గోల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ పిలువబడేది)
Sd/-
సత్నామ్ సింగ్
డైరెక్టర్ అండ్ CFO
DIN: 09526002

తేదీ : 12.02.2024
స్థలం: లుధియానా


Edited, Printed, Published&Owned by GANJI PADMA.Printed at Sri Datta Sai Graphics,H,No.1-1-651/8, Behind Andhra Bank ATM,Gandhi Nagar, Hyderabad-500080. Published from H.No.#EWS QUTRS-182,Baghlingampally, Hyderabad-500044.(Telangana) Phone:9866405440,9849207364Editor-Ganji Padma e-mail:megajyothi2012@gmail.com RNI.NO.APTEL/2012/47548

